# వరంగల్ జిల్లా రాజపత్రము

## ఎక్స్‌ట్రార్డినరి

అధికారము వలన ప్రచురించబడినది.

నెం. 8/WGL/2015 వరంగల్ జిల్లా డిసెంబర్ తేది: 03-03-2015


## నగర పంచాయితి కార్యాలయము :: మహబూబాబాద్, వరంగల్ జిల్లా

### ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. ఎ1/1450/టి.బి./2014 తేది : 24-02-2015

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘం చట్టం, 1965 లో గల షెడ్యూలు-11 లోని రూల్ 8 (1) టాక్సెస్ మరియు ఫైనాన్స్ రూల్స్ ప్రకారము అసెస్‌మెంట్సు ఆఫ్ టాక్సు రూల్స్ 1990లోని రూలు 2 మరియు 7 (2) ల ప్రకారము శ్రీయుత కమీషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ, తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్‌గారి సర్క్యులర్ ఆర్.ఓ.సి.నెం. 226/2014-యం1, తేది: 23-09-2014 మరియు 21-01-2015 ప్రకారము మహబూబాబాద్ పురపాలక సంఘమును 4 జోన్లుగా విభజించి ఆస్తిపన్ను సవరణపై మదింపు కొరకు వివిధ రకములైన వాడుకలను గుర్తించి ప్రతి చదరపు మీటరుకు నెలసరి అద్దెను నిర్ధారించి తేది : 27-01-2015 నాడు ముసాయిదా ప్రకటన ఈనాడు దినపత్రిక మరియు వరంగల్ జిల్లా రాజపత్రము నెం. 6/WGL/2015 తేది : 13-02-2015 ద్వారా ప్రజలకు తెలియజేస్తు వారి అభ్యంతరములు సలహాలు, సూచనలు కోరడమైనది.

మరియు తేది : 07-02-2015 రోజున మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిల్ గౌరవ చైర్‌పర్సన్, గౌరవ వైస్‌చైర్‌పర్సన్, గౌరవ సభ్యులు, గౌరవ కోఆప్షన్ సభ్యులతో అనియత సమావేశము (ఇన్ ఫార్మల్ సమావేశము) ఏర్పాటుగావించి ఇట్టి ప్రతి చదరపు మీటరుకు నిర్ణయించిన నెలసరి అద్దెపై సూచనలు కోరడమైనది.

ప్రజల నుండి మరియు గౌరవ చైర్‌పర్సన్ మరియు వైస్‌చైర్‌పర్సన్, గౌరవ సభ్యులు మరియు గౌరవ కో ఆప్షన్ సభ్యులు నుండి వచ్చిన సూచనలను, సలహాలు, అభ్యంతరములను పరిగణలోనికి తీసుకొని, ముసాయిదా ప్రకటనలో పొందుపరిచిన నెలసరి అద్దెలను మరియు జోన్‌లో గల ఏరియాలను సవరించుచు, ఇట్టి ప్రతి చదరపు మీటరునకు నిర్ణయించిన అద్దె విలువలు తేది : 01-04-2015 నుండి అమలుకు వచ్చునట్లుగా నిర్ధారించుచు తుది ప్రకటన జారీ చేయడమైనది.

సం॥

(టి. రాజలింగు)

కమీషనర్,

పురపాలక సంఘం, మహబూబాబాద్.

Scanned by CamScanner